# 'ఫన్' పరాగ్




హాస్యబ్రహ్మ శంకర నారాయణ

# 'పన్'పరాగ్

హాస్యబ్రహ్మ శంకరనారాయణ

Publications
2002

**PUN PARAG**
**Hasya Brahma Sankara Narayana**

© *Media House Publications*
First Published: March, 2002

*Cartoons: Jayadev*
*Cover Design:*
Laxmi Digital Graphics
& : 040-767 8411

*Type Setting:*
N.Raghu Ramaiah
&: 040-634 0377

*Printed at:*
Akruthi Offset Printers
&: 040-766 4525

*For Copies:*
- **Media House Publications**
  1-9-289/4, Behind Post Office
  Vidyanagar, Hyderabad - 500 044.
  &: 040-760 7307

- **Visaalaandhra Book House**
  All Branches

Price: **Rs. 50**
us **$ 10**

# అక్షరాభిషేకం...



భగవాన్ శ్రీసత్యసాయి బాబా

పాదపద్మాలకు

భక్తితో

**-శంకర నారాయణ**

# కేరాఫ్ 'పన్'పరాగ్

ప్రతి మనిషికి డ్రస్సు ఎంత అవసరమో, అడ్రస్సూ అంతే అవసరం. నాకూ అడ్రస్సు అవసరం. ఆంధ్రప్రభ దినపత్రిక ఆదివారం అనుబంధంలో 'పన్'పరాగ్ రాయటం మొదలుపెట్టినప్పటి నుంచి అదే నా అడ్రస్సు అయింది. అదే నా 'పెన్‌కోడ్' అయింది. అందుకు అశేష ఆంధ్రప్రభ పాఠక లోకానికి నా కృతజ్ఞతా నమస్సుమాంజలులు.

ఈ శీర్షిక రాయడానికి ప్రేరణ నిచ్చిన వారు నా చేత జర్నలిజంలో ఓనమాలు దిద్దించిన మా గురువర్యులు అప్పటి ఆంధ్రప్రభ దినపత్రిక డిప్యూటీ ఎడిటర్, ప్రస్తుత ఆంధ్రభూమి ఎడిటర్ శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రిగారికి వినమ్ర నమస్సులు. 'పన్'పరాగ్‌ను ప్రచురించిన ఆంధ్రప్రభ దినపత్రిక వారికి నా ధన్యవాదాలు.

నా రచనలను తెలుగునాట వివిధ రంగాల్లో గజ్జెకట్టిన మహనీయులైన వారందరూ చదివి, నన్ను ఆశీర్వదించాలని కోరుకున్నాను. అది నెరవేరింది. అదే నాకు కొండంత.

ఈ గ్రంథ ప్రచురణ భారాన్ని తమ భుజస్కంధాల మీద వేసుకున్న వారు మీడియా హౌస్ పబ్లికేషన్స్ అధినేత, ఆత్మీయ మిత్రుడు డాక్టర్ గోవిందరాజు చక్రధర్ గారికీ, డైరెక్టర్ శ్రీమతి జి.రేఖగారికి నా కృతజ్ఞతలు. వారి భుజాలు మరింత పటిష్టం కావాలని నా ఆకాంక్ష.

తన కార్టూన్ల ద్వారా ఈ గ్రంథానికి వన్నెతెచ్చిన ప్రముఖ కార్టూనిస్ట్ జయదేవ్ గారికి, కవర్ డిజైన్ చేసిన లక్ష్మీ డిజిటల్ గ్రాఫిక్స్ మూర్తిగారికి, తప్పుల్లేకుండా కంపోజ్ చేసి ఇచ్చిన ఎన్.రఘురామయ్య గారికి, అందంగా ముద్రించిన ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్ కిరణ్ గారికి ధన్యవాదాలు.

–శంకర నారాయణ



# హాస్యమే! స్వంతమే!



ఉన్నదాన్ని ఉన్నట్టు కాకుండాచేస్తే హాస్యంపుట్టే అవకాశం కలుగుతుంది. లేనిదాన్ని ఉన్నట్టు చూపెట్టినా హాస్యం రావచ్చు. కాకపోతే వాటిని చేయగలగాలి.

ఇప్పుడు ఎక్కడైనా ఉన్నారేమో తెలియదు, విప్రవినోదులని ఒక్క గారడీ వాళ్ళ కులమే ఉండేది. వాళ్ళు ఊళ్ళోకి వస్తున్నారంటే ఊళ్ళో వాళ్ళందరికీ ఏవో లేనిపోనివన్నీ కనపడతాయి. విప్రవినోదులు అంటే చోటు (స్థితి) మార్చి వినోదింపచేసేవాళ్ళు. విప్రవినోది చేతుల్లో ఉన్న బీడీముక్క ఎవడి పెదవుల మధ్యకో వెళ్ళిపోతుంది. విప్రవినోది చేతిలో ఉన్న వస్తువు అందరూ చూస్తూ ఉండంగానే వేరే రూపం ధరిస్తుంది.

నేను ఇప్పుడు విప్రవినోదులను గురించి రాయబోవడం లేదు. భాషనూ, భావాన్నీ మార్చి అలరించే తతంగాన్ని గురించి వ్రాస్తున్నాను.

మిత్రుడు శంకర నారాయణ వారం, వారం ఆంధ్రప్రభలో శబ్దాలను కొద్దిగా మార్చి వినోదం, విజ్ఞానం కల్పిస్తూ ఉన్నాడు. రకరకాల పాడుపనులు చేసే నాయకుల పేర్లు రకరకాలుగా మార్చితే తప్పేమి?

మన దేశంలో మన ముచ్చట్లేవీ మనకు వినోదం కల్పించడంలేదు. ఎవళ్ళెవళ్ళ స్వార్థాలో రాజకీయాలై, వ్యాపారాలై, సాహిత్యాలై మనకు వినోదాలు కల్పిస్తున్నయ్యి. వినోదం కల్పించడం పెద్ద మనిషి పనికాదు అని ఒక మూఢ నమ్మకమూ ఉంది.

అసలు సంగతేమిటంటే, హాస్యం పెద్ద ఆలోచనవలననే సాధ్యం. దానికి సాహిత్యంకూడా తోడవుతే చమత్కారం సిద్ధిస్తుంది, ఇవ్వి మన మామూలు పెద్దల్లో లేవు. పడికట్టు రాళ్ళలాంటి కొన్ని మాటలు నవ్వాలనే మొహమాటం కల్పించ వచ్చు. కానీ నవ్వడానికి నవ్యవిశేషం ఏదో ఉండాలి. రాజకీయవాదుల ప్రత్యేకత చూడండి. ఎప్పటికప్పుడు కొత్తగా ప్రజలను చెడగొట్టే మాటలంటూ ఉంటారు... చేతలు చేస్తూ ఉంటారు!

ఒక శబ్దాన్ని కొద్దిమార్పులు, కూర్పులు, చేర్పులతో వేరే అర్థం స్ఫురించేటట్టు రూపొందించడం ఒక హాస్య ప్రక్రియగా పలువురు చేస్తున్నదే. తెలుగులో పరుషాలు, సరళాల మార్పిడితో ఈ హాస్యయోగం కొంత సిద్ధిస్తుంది.

వర్ణవ్యత్యస్తంవల్ల కొంతహాస్యం సిద్ధిస్తుంది. వర్ణవ్యత్యస్తం అంటే ఒక శబ్దం

లోని అక్షరాలను తారుమారు చేయడం. పేర్లూ, ఇంటి పేర్లూ అక్షరాల గజిబిజి కింద మార్చి సంతోషించడం లేదూ మనం?

అక్షరాలను గజిబిజి చేసినట్టే భావాలను కూడా గజిబిజి చేయవచ్చు. ఇది భావవ్యత్యస్తం. వాక్యంలో ఉన్న భావాల్నే అటుదాన్ని ఇటు, ఇటుదాన్ని అటు మార్చేస్తే సరి. చోటుమార్పువల్ల హాస్యం పుడుతుంది కదా!

విదేశీ ప్రముఖులెవళ్ళో వచ్చి, ప్రణాళికా మండలితో, మన అభివృద్ధి ప్రణాళికను గూర్చి చర్చించి, గాంధీజీ సమాధిపైన పుష్పగుచ్ఛాలు ఉంచారు. దానినే సమాధితో చర్చించి, మండలిపై గుచ్ఛాలు ఉంచితే? నవ్వులాటే–

ఒక ఇంట్లోకి ఒక లావాటివాడు ఏ ద్వారంగుండా వెళ్ళాడూ అని చర్చి స్తుంటే, వాడి చుట్టూ ఇల్లు కట్టారంటే హాస్యమే కదా?

హాస్యాన్ని ఒక అలంకారంగా మనవాళ్ళు చెప్పారు కానీ, హాస్యంలోనే చాలా అలంకారాలున్నయ్యి.

హాస్యం తీక్షణత అది కలిగించే హాసాన్ని బట్టి ఉంటుంది. హాసం, అప హాసం, ఉపహాసం, మందహాసం ఇట్లా ఇట్లా.

చదువురాని వాళ్ళకూ, సంస్కారం లేనివాళ్ళకూ బూతులే హాస్యం – అహం కారమే హాస్యం. తెలుగులో హాస్యం తక్కువ. తెలుగు వాళ్ళందరూ పెద్ద మనుష్యులే కదా!

పత్రికా రచన అహంకార మానవాళికి గల అంతస్తులను గణనలోకి తీసు కోదు. హాస్యంలో, చమత్కారంలో నెలకొన్న ఈ అహంకారం తరచూ విమర్శలకు గురికాక తప్పదు. ఇట్లా జరగాలి కూడాను.

ఇంతకూ హాస్యం, చమత్కారం మా శంకర నారాయణగారిని వరించినయ్యి. కాలం గడచినకొద్దీ, అది మరింత రుచ్యం అవుతుంది.

యవ్వనంలో (రచనా యౌవనం) శబ్దాన్ని మరీ సన్నిహితంగా ఆశ్రయించు కోవాలి. ప్రౌఢతనం వచ్చేటప్పటికి శబ్దం నిమిత్తమాత్రం. స్పర్శామాత్రం. వృద్ధాప్యం వచ్చేసరికి శబ్దం వాసనామాత్రం. దాంపత్య జీవితం వలెనే.

పత్రికా రచయితల్లో న్యాపతి నారాయణమూర్తి కొంచెం హాస్యం రాశాడు. ఆపైన క్రొవ్విడి లింగరాజు. మొత్తానికి ఎక్కువ మంది రాయలేదు. ఎక్కడైనా ఇంకా నక్కి ఉన్నారేమో? వాళ్ళ హాస్యం స్వల్పమైనా సొంతం. అనువాదంకాదు. మిత్రుడు శంకర నారాయణదీ స్వంతమే.

**జి.కృష్ణ**
(సుప్రసిద్ధ జర్నలిస్టు)
జనవరి 31, 1999



# చమత్కార చంద్రుడు

**శం**కర నారాయణ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన గురించి చెప్పడంకాని, వ్రాయడంకానీ సూర్యుడు వేడిగా ఉంటాడు, చంద్రుడు చల్లగా ఉంటాడన్నట్లు ఉంటుంది. వీరి హాస్యం ఉప్పులాంటిది. ఉప్పు చవకగా వస్తుంది కదాని వంటకాల్లో ఎక్కువగా వేస్తే విషమవుతుంది, తక్కువగావేస్తే చప్పగా ఉంటుంది. సమపాళ్ళల్లో వేస్తే రుచిగా ఉంటుంది. వీరి హాస్యం సమపాళ్ళలో వేసిన వంటకాల్లో ఉప్పువంటిది. ఏ కళైనా ఒంటబట్టాలి. తర్వాత సాధనవల్ల దాన్ని హిమాలయ శిఖరాల్లోకి తీసికెళ్ళవచ్చు. వీరికి రచనా వ్యాసంగం, వ్యంగ్యం, హాస్యం, ఒంటబట్టినటువంటివి. వీరి హాస్యం చాలా పదునుగా, సామాజిక స్పృహ కలిగించేదిగానూ, ఆనందాన్ని కలిగించేదిగానూ ఉంటుంది. హాస్యంలో 'నాళిక' అని ఒకటి ఉంది. ఈడ్చి కొట్టినట్టుగా ఉంటుంది. ఉదాహరణకి చాకిరేవులో ఒక రజకుడు బండమీద తాను ఉతికే గుడ్డను బండమీద బాదుతూ కొడుతూ ఉతుకుతున్నాడట. ఒక విదేశీయుడు ఆ చర్యచూచి "Why he is trying to break that stone with that piece of cloth' అన్నాడట. పైకోణం కూడా వీరి రచనలో అక్కడక్కడా కనబడుతుంది.

ధీరత్వం, ప్రియ వక్తృత్వం, దాతృత్వం
ఉచితజ్ఞత అభ్యాసేన లభ్యన్తే
చత్వారం సహజగుణా!

పైవి ఎలానైతే ఒంటబట్టందిరావో. అలాగే హాస్యంకాని, హాస్య రచనకానీ సహజంగా రావాలి. ఆ శక్తి మా శంకర నారాయణగారి జర్నలిజంలోను, రచనల్లోనూ కనబడుతుంది.

ఆయన హాస్యావధానం చేసి ప్రేక్షకులను ఆనంద డోలికల్లో ముంచెత్తారు. అవధానమే సామాన్యమైనది కాదు. అందులో హాస్యావధానం!

శ్రీ శంకర నారాయణగారు మంచి పండితుడు, విమర్శకుడు, ఉత్తమ జర్నలిస్టు. వారితో నేను అవధానంలో అప్రస్తుత ప్రశంసలో పాల్గొన్నప్పుడు ఆయన పాండితీ ప్రకర్ష నన్ను ముగ్ధుణ్ణి చేసింది. మరువలేను. వారి ప్రతిభ ఆ చంద్రతారార్కం ఉండేది. హాట్స్ ఆఫ్ టు హిమ్.

శుభాభినందనలతో

మీ
**నేరెళ్ళ వేణు మాధవ్**
(విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ సమ్రాట్)

శంకర నారాయణ అభినవ పాణిని

**–తిరుమల రామచంద్ర**

## అటు ఫన్ - ఇటు గన్

**ఫ**న్‌గన్ శీర్షిక కింద శంకర నారాయణ హాస్యోక్తులు ఒకసారి ఫన్ ఇస్తున్నాయి. మరొకసారి గన్‌దెబ్బ కొడుతున్నాయి. మీ 'పన్'పరాగ్ న్యాపతి నారాయణమూర్తి పాన్ సుపారీని జ్ఞప్తికి తెస్తున్నది.

**–వావిలాల గోపాలకృష్ణయ్య**

(25.11.1995)

## పద చమత్కారాల దిట్ట

**ఆం**ధ్రప్రభ ఆదివారం సంచికలో 'రైతులు పలికేవీ బీజాక్షరాలే' అనే పన్ లోని పలుకుకూ, పదునుకూ మిమ్మల్ని అభినందిస్తున్నాను. పద చమత్కారాలను రాశులు పోస్తున్నారు. ప్రతి ఆదివారం మీ 'పన్'పరాగ్ పరంపర గుబాళిస్తోంది. నిత్యనవీనంగా ఉంది. సంతోషం.

**డాక్టర్ సి.నారాయణరెడ్డి**

*(జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్)*



# 'పన్'పరాగ్

- కొత్త జంటకు 'పగలు' తంటా!
- నేతల బలం 'బూతు'ల్లోనే తేలుతుంది.
- కరెంటు వారికి మించిన సినీ దర్శకులు లేరు. 'కట్ కట్' అనడం వారికి వైర్లతో పెట్టిన విద్య
- కట్నాల కోసం పీడించేవారు 'వర'రూప రాక్షసులు
- అన్నదాతలు 'ధాన్యజీవులు'
- పెళ్లంటే నూరేళ్ళ 'వంట'
- కాకా గీతానికి స్తుతి లయలు ముఖ్యం
- అవధానం ఫెయిలయితే అధ్వాన్నం
- అందరూ 'ముందుకు పోవాలని' కోరుకునే వాడు కండక్టరే
- సమ్మె 'విధి'వైపరీత్యం
- తాగుబోతులవి చౌక'బారు' తగవులు
- గతం రాతియుగం... ప్రస్తుతం నాతి యుగం
- నాటు వైద్యులు 'నాట్' వైద్యులు
- స్వాతంత్ర్యోద్యమం 'చెర' స్మరణీయం
- చెలికీ చెలికీ గాలివాన
- అల్లుళ్లూ కొడుకులూ లేనివాడే ఆదర్శ నాయకుడు
- నటుడు ముదిరితే నాయకుడవుతాడు
- స్తుతి మించితే సుత్తి
- కాముడన్న పేరే గానీ 'కామ్'గా ఉండడు, ఉండనీయడు

K వృద్ధాప్యం ఓ ‘ముడత పేచీ’

K ‘అన్నం’ పున్నెం ఎరుగని వారు అభాగ్యులు

K మంత్రుల మాటలే మంత్రాలు

K నేషనల్ ఫ్రంట్ పార్టీలు విశ్వా‘మిత్రపక్షాలు’

K ఎం.సి.హెచ్‌లో ‘జంట నరకాలు’

K కండబలం లేకుంటే ‘కండ’క్టర్ పని కష్టం!

K చలికీ చెలికీ దగ్గర సంబంధం

K తెలుగు పత్రికలకు ‘కలర్’ బ్లైండ్‌నెస్!

K ఏ సి.ఎమ్ ఏడాది ఉండడు. ఇదే ‘హస్త’ సాముద్రికం!

K ‘తన్ను’మాలిన ధర్మం తనువుకెంతో క్షేమం!

K బీరువా ఉంటేనే ‘సేఫ్’సైడ్!

’K ‘వన్’కాయకు ‘టెన్’కాయ పదిరెట్లు

K అందరూ ‘చెయ్యి’జూపేది హస్తసాముద్రికుడి దగ్గరే!

K ‘రాసి’ రంపాన పెట్టడం జర్నలిస్టుల విధి

K ‘అట్ట’హాసం లేకుంటే పుస్తకాలు అమ్ముడుపోతాయా?

K అర్థం కానిది ప్రాచీన కవిత్వం. అర్థం లేనిది ఆధునిక కవిత్వం

K అవినీతి పెరిగి గడ్డికొరత హెచ్చింది

K ఆటవిక రాజ్యం అన్నలదే

K సుల్తాన్ బజారులో ‘కోటి’ పాట్లు

K ప్రతినిధినీ వదలనివాడు ప్రతినిధి

K ‘హిట్’ లిస్టులో పడితే నేతలకు భయం, నిర్మాతలకు ఆనందం






## J ఇంకిపోని ‘పెన్నిధులు’ ఎడిటర్లు

K ‘చను ధర్మ శాస్త్ర’మంటే నవతరానికి మక్కువ

K చనువు ముదిరితే మనువు

K లాయర్లకు అవసరం లయ్యర్లు

K ప్రతిపక్షాలు గెలిస్తే అధికారం ద్రౌపదే

K పొగడ్తలో పొగ ఉంది

K కాల్‌గరల్ కాలుజారిన గరల్

K పొరుగింటి ‘పిల్ల’కూర రుచి

K స్త్రీ విద్యకు పెళ్లి ‘పతిబంధకం’

K భార్య ‘శారీ’ అంటే భర్త ‘సారీ’ అంటాడు.

K ‘వల్లకాడు’ తప్పించుకోవడం ‘వల్లకాదు’

K సాహిత్య క్షేత్రానికి ‘కవులు’ కావాలి

K కూడు కూడు అనడమే మన మైనస్ పాయింట్

K అనుబంధానికి అంతస్థుల భేదం అడ్డు కాదంటాయి అపార్ట్మెంట్లు!

K వంచించిన ప్రియుడు 'సెక్స్' క్యూజ్‌మీ అంటాడు!

K దేంట్లోనూ తక్కువ 'తినరు' రాజకీయ నాయకులు!

K ఫుట్‌బాల్ 'గోల్' మాల్

K 'చెడీ' చప్పుడు లేకుండా ఉండటం కష్టం

K అందితే జట్టు అందకపోతే 'జుట్టు' ఇది కొందరు క్రికెటర్ల గేమ్!

K నిరసన మంత్రం 'బందే'మాతరం!

K కారు షెడ్డు 'కారా'గారం!

K 'గుడ్'లు మంచివి!

K వరుడి 'వర్దు' ఫైనల్!




J **సైజు తగ్గడానికి ఎక్సర్‌సైజు**






J **'టిప్' టాప్‌గా ఉండాలంటారు సర్వర్లు**

K యవ్వనంలో 'బారు'సాల!

K బీరువాలో బీరు భద్రం

K కోరి వేసేది 'కొర్రీ'

K మున్సిపాలిటీ 'బోరు' అందరికీ ఇష్టం

K 'నల్లా' లొచ్చాక 'వెల్'విషర్లు కరువయ్యారు

K పెన్నుకు పెత్తనమిస్తే ఇంకిపోవడం ఖాయం

K తలనయినా నేతలనయినా 'దువ్వక'పోతే 'చిక్కులు'

K పోలీసు గన్ మ్యాన్, పొలిటీషియన్ స్లోగన్ మ్యాన్

K ఐఎంఎఫ్ కొట్టినందుకు కాదు ప్రతిపక్షాలు నవ్వినందుకు బాధ

K దేవీలాల్ లావా దేవీలాల్

K కొన్ని పత్రికలది 'కసి ధారావ్రతం'

K కొర్రీతో తలగోక్కుంటాయి ఫైళ్ళు

K కండక్టర్ల 'కస్సు బస్సులు' ప్రయాణికులకే!

K గిల్టు నగలు ధరిస్తే ఎందుకు గిల్టీ?

K పని లేకున్నా 'పని'ష్మెంటే

K దివాలీ తర్వాత దివాలా!

K హోటల్ భోజనం ... ఆఫీసు నిద్ర

K మనియార్డర్ 'ఇమ్మని ఆర్డర్'

K పాండిత్యం ప్రకృతి... పైత్యం వికృతి

K వరుడు ప్రవరుడు కావాలని వధువు ఆకాంక్ష!

K 'బుడ్డి' మంతుడికి పిల్లనివ్వరు!

K కొందరు కవులు కేవలం 'గణాచారులు'




J **చెత్త 'వీధి వైపరీత్యం'**






J **చీరెలకు ముఖ్యం 'ఫాల్స్ ప్రిస్టేజీ'**

K మనీకి ముందు... పనికి వెనక

K అభ్యాసం 'కాసు'విద్య

K ప్రియురాలు వేసేది 'మొహమాటం బాంబు'

K 'అన్నా'థరైజ్డ్ లీడర్లు తెలుగుదేశం నాయకులు

K 'మాన్' మర్యాదలు ముఖ్యం అంటారు సిక్కు టెర్రరిస్టులు

K ఏలినవారి శని అయిదేళ్ళు

K 'సారా'ంశం తెలిసిన వారే 'మద్య'వర్తులు

K డాక్టర్లకు రోగులే 'ఫీవరైట్లు'

K రిజర్వేషన్లతోపాటు డిజర్వేషన్లూ ఉండాలి!

K గుడిసెలో గుడి ఉంది

K బూతులు వినడానికి, చూడటానికి లైసెన్సు ఉన్నవారు సెన్సారు వారే!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=608**